# LOS ANGELES కౌంటీ
# రిజిస్ట్రార్-రికార్డర్/కౌంటీ క్లర్క్

## జూన్ 2022 ప్రాథమిక ఎలక్షన్ తరచుగా అడుగు ప్రశ్నలు

### ఓటరు రిజిస్ట్రేషన్

**నేను ఓటు వేయడానికి ఎలా రిజిస్టర్ చేసుకోగలను?**

- ఓటు వేయడానికి ఆన్‌లైన్‌లో **LAVOTE.GOV** వద్ద రిజిస్టర్ చేసుకోవడం సులభమైన పద్ధతి.
- ఓటరు రిజిస్ట్రేషన్ దరఖాస్తులు లైబ్రరీ, DMV కార్యాలయం మరియు Norwalkలోని రిజిస్ట్రార్ ప్రధాన కార్యాలయం వంటి చాలా ప్రభుత్వ భవనాలలో కూడా అందుబాటులో ఉంటాయి.
- ఈ ఎన్నికలకు మెయిల్ ద్వారా ఓటు బ్యాలెట్‌ను అందుకోవడానికి ఓటర్లు **మే 23**లోపు ఓటు వేయడానికి రిజిస్టర్ చేసుకోవాలి.

**నేను ఓటు వేయడానికి రిజిస్టర్ చేసుకున్నానా లేదా నా రిజిస్ట్రేషన్ స్థితిని నేను ఎలా చెక్ చేయగలను?**

- ఓటర్లు తమ రిజిస్ట్రేషన్ స్థితి మరియు సమాచారాన్ని ఆన్‌లైన్‌లో **LAVOTE.GOV/VRSTATUS** వద్ద చెక్ చేయవచ్చు.

**నేను గడువులోపు రిజిస్ట్రేషన్ చేసుకోవడంలో విఫలమైనప్పటికీ నేను ఓటు వేయవచ్చా?**

- అవును. **మే 23**లోపు రిజిస్ట్రేషన్ చేయడంలో విఫలమైనప్పటికీ అర్హతగల ఓటరు ఎవరైనా LA కౌంటీలోని ఏ ఓటుసెంటరులోనైనా షరతులతో కూడిన ఓటరు రిజిస్ట్రేషన్ (అదే రోజు నమోదు) ద్వారా స్వయంగా ఓటు వవచ్చు.

**నేను నా ఓటరు రిజిస్ట్రేషన్ సమాచారాన్ని ఎప్పుడు అప్‌డేట్ చేయాల్సిఉంటుంది?**

- మీ అడ్రసు మారినట్లయితే, మీ పేరు మార్చినట్లయితే లేదా మీ రాజకీయ పార్టీ అనుబంధాన్ని మార్చాలనుకుంటే.

---

### మెయిల్ ద్వారా ఓటు

**నేను నా మెయిల్ బ్యాలెట్ ద్వారా ఓటును ఎప్పుడు అందుకోగలను?**

- **మే 5** నుండి రిజిస్టర్ చేసుకున్న ఓటర్లందరికీ మెయిల్ బ్యాలెట్ ద్వారా ఓటు మెయిల్ చేయబడుతుంది.

**నేను నా మెయిల్ బ్యాలెట్ ద్వారా ఓటును ఎలా ట్రాక్ చేయగలను?**

- ఓటర్లు california.ballottrax.net.లో **Where's My Ballot** (వేర్ ఈజ్ మై బ్యాలెట్)కు సబ్‌స్క్రైబ్ చేయడం ద్వారా తమ బ్యాలెట్‌ను ట్రాక్ చేయవచ్చు. ఇది మీ బ్యాలెట్ స్థితి గురించి టెక్స్ట్, ఇమెయిల్ లేదా వాయిస్ మెయిల్ ద్వారా ఆటోమేటిక్ నోటిఫికేషన్‌లను పంపే ఉచిత సబ్‌స్క్రిప్షన్.

**బ్యాలెట్ డ్రాప్ బాక్స్ స్థానాల జాబితాను నేను ఎక్కడ వెతకగలను?**

- ఆన్‌లైన్‌లో **LAVOTE.GOV** వద్ద.
- ఓటరు నివాసానికి సమీపంలో ఉన్న అనుకూలమైన బ్యాలెట్ డ్రాప్ బాక్స్ స్థానాల జాబితా మెయిల్ ద్వారా ఓటు ప్యాకెట్‌లో చేర్చబడింది.

**నేను వాపసు ఎన్వలప్‌పై ఎందుకు సంతకం చేయాలి?**

- ఓటరు అర్హతను నిర్ధారించడానికి రిజిస్ట్రేషన్ రికార్డులోని సంతకంతో వాపసు ఎన్వలప్‌పై సంతకాన్ని రిజిస్ట్రార్ పరిశీలిస్తారు.

**నేను వాపసు ఎన్వలప్‌పై నా పుట్టిన తేదీ లేదా వాపసు తేదీని వ్రాయాలా?**

- బ్యాలెట్ వాపసు చేసిన తేదీని వ్రాయండి. బదులుగా ఓటరు వారి పుట్టిన తేదీని వ్రాసినట్లయితే, బ్యాలెట్ ప్రాసెస్ చేయబడుతుంది మరియు ధృవీకరించబడిన తరువాత, ఎన్నికల రాత్రి లెక్కించబడుతుంది.

**నేను నా బ్యాలెట్‌ను ఎప్పుడు సబ్మిట్ చేయాలి?**

- ఓటర్లు తమ బ్యాలెట్‌ను అందుకున్న తరువాత, వీలైనంత త్వరగా వాపసు చేయవచ్చు.
- అన్ని బ్యాలెట్లు తప్పనిసరిగా ఎన్నికల రోజు నాటికి పోస్ట్‌మార్క్ చేయబడిఉండాలి మరియు వాపసు చేయబడాలి.
- ఎన్నికల రోజు నాటికి పోస్ట్‌మార్క్ చేయబడాలి మరియు ఎన్నికల రోజు తరువాత 7 రోజులలోపు అందిన బ్యాలెట్లను మా కార్యాలయం అంగీకరిస్తుంది.

# LOS ANGELES కౌంటీ రిజిస్ట్రార్-రికార్డర్/కౌంటీ క్లర్క్

## జూన్ 2022 ప్రాథమిక ఎలక్షన్ తరచుగా అడుగు ప్రశ్నలు

### మెయిల్ ద్వారా ఓటు

**నేను బ్యాలెట్‌ను అందుకోకపోతే లేదా అది పాడైపోతే ఏమి చేయాలి?**

- ఓటర్లు **LAVOTE.GOV/REPLACEBALLOT**లో భర్తీ బ్యాలెట్‌ను అభ్యర్థించవచ్చు. భర్తీని అభ్యర్థించడానికి చివరి రోజు **మే 31**.
- (800) 815-2666, ఎంపిక 2కు ఫోన్ చేయడం ద్వారా, లేదా మీ పూర్తి పేరు, పుట్టిన తేదీ మరియు అడ్రసుతో votebymail@rrcc.lacounty.govకు ఇమెయిల్ చేయండి.

**నేను వేరే భాషలో మెయిల్ బ్యాలెట్ ద్వారా ఓటును ఎలా అభ్యర్థించగలను?**

- శాంపిల్ బ్యాలెట్ బుక్లెట్ వెనుక భాషా అభ్యర్థన ఫారంను పూరించండి మరియు వాపసు చేయండి.
- రిజిస్ట్రార్ బహుభాషా సేవల విభాగానికి (800) 815-2666, ఎంపిక 3 వద్ద ఫోను చేయండి.
- అందుబాటులో ఉన్న భాషలు: అర్మేనియన్, చైనీస్, ఖమర్, ఫార్సీ, కొరియన్, స్పానిష్, తగలోగ్, వియత్నామీస్, హిందీ, జపనీస్, థాయ్, రష్యన్, బర్మీస్, తెలుగు, గుజరాతీ, ఇండోనేషియన్, మంగోలియన్ మరియు బెంగాలీ.

---

### ఇన్-పర్సన్ (స్వయంగా) ఓటింగ్

**నేను ఇన్ పర్సన్ (స్వయంగా) ఓటు వేయవచ్చా?**

- అవును. ఓటర్లు **మే 28** నుండి ఏదైనా ఓటు సెంటరులో ఇన్ పర్సన్ (స్వయంగా) ఓటు వేసే అవకాశం ఉంటుంది.
- ఓటు సెంటర్లు ప్రతిరోజూ ఉదయం 10 నుండి సాయంత్రం 7 గంటల వరకు మరియు ఎన్నికల రోజున ఉదయం 7 నుండి రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంటాయి.

**నేను ఓటు సెంటరును ఎలా వెతకగలను?**

- ఓటు సెంటర్ యాప్‌ను చూడటానికి **LOCATOR.LAVOTE.GOV**ను సందర్శించండి.
- ఈ యాప్ LA కౌంటీలోని అన్ని ఓటు సెంటరు లొకేషన్లను మరియు అంచనా వేయబడిన నిరీక్షణ సమయాలను చూపిస్తుంది.
- రిజిస్టర్ చేసుకున్న ప్రతి ఓటరుకు వారి ఇంటికి సమీపంలోని ఓటు సెంటర్ స్థానాలను జాబితా చేసిన ప్రత్యేక మెయిలర్‌ను మే నెల మధ్యలో మెయిల్ చేయబడుతుంది.

**నేను ఇన్ పర్సన్ (స్వయంగా) ఎప్పుడు ఓటు వేయగలను?**

- ఓటర్లు **మే 28** నుండి ఏ ఓటు సెంటరునైనా సందర్శించవచ్చు.
- ముందస్తు ఓటింగ్ అవకాశాలను సద్వినియోగం చేసుకోండి మరియు ముందుగానే ఓటు వేయండి.

**మీరు COVID-19 నుండి ఓటు సెంటర్లను ఎలా సురక్షితంగా ఉంచుతున్నారు?**

- అన్ని ఓటు సెంటర్లు ప్రస్తుత ప్రజారోగ్య మరియు భద్రతా మార్గదర్శకాలను అనుసరిస్తాయి.
- ఎన్నికల కార్యకర్తలు ముఖానికి మాస్క్ ధరిస్తారు మరియు క్రమ పద్ధతిలో ఉపరితలాలను తుడిచివేస్తారు.
- ఓటర్లు ముఖానికి మాస్క్ ధరించాలని గట్టిగా సిఫార్సు చేయబడింది.

**నేను ఓటు సెంటర్లో ఓటు వేయడానికి ఐడెంటిఫికేషన్ చూపించాలా?**

- California చట్టం ప్రకారం రిజిస్టర్డ్ ఓటర్లు ఓటు వేసేటప్పుడు ఐడెంటిఫికేషన్ చూపించాల్సిన అవసరం లేదు.
- అయితే, ఓటరు మొదటిసారి రిజిస్టర్ చేసుకున్నట్లైతే, వారు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే ప్రభుత్వ ఫోటో IDని లేదా సోషల్ సెక్యూరిటీ నంబర్‌లోని చివరి నాలుగు అంకెలను అందించాలి.